## శ్రీ హరిహర క్షేత్రంలో నేటి నుంచి నిత్యాన్నదానం




8 లో...


18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 7 నవంబరు 2024 పేజీలు 8


# నాడు పరుగులు.. నేడు నిర్లక్ష్యం

- జిల్లాలో అధికారుల పనితీరుపై విమర్శల వెల్లువ
- అధికార పార్టీకి తలనొప్పిగా అధికారుల పనితీరు
- కొందరు అధికారుల్లో గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలు బయటపడతాయని బెంబేలు
- మరికొందరికి తగ్గిన అక్రమ ఆదాయం
- ఫలితంగా కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లడంలో అధికారుల వైఫల్యం
- నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై వేటుకు సిద్ధమవుతున్న ప్రజాప్రతినిధులు

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అయిదు నెలలు గడుస్తుంది. అధికారులను మాత్రం పాత ప్రభుత్వ ఊహలు వదలడం లేదు. గత ప్రభుత్వంలో ఉత్సహంగా పనిచేసిన అధికార యంత్రాంగం నేడు కదలని పరిస్థితి. దీంతో జిల్లాలోని ఎమ్మెల్యేలకు అధికారుల తీరు తలనొప్పిగా మారింది. ప్రజలకు మేలు చేయాలని ప్రజాప్రతినిధులు మొత్తుకుంటున్నా అధికారుల తీరులో మాత్రం చలనం రావడంలేదు. ఫలితంగా పనిచేయని అధికారులపై ఉక్కుపాదం మోపేందుకు ప్రజాప్రతినిధులు సిద్ధమవుతున్నారు.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ ముందుకెళుతుంది. అయితే క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయాల్సిన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులకు మాత్రం పాత ప్రభుత్వ వాసనలు వీడటం లేదు. ఫలితంగా గత ప్రభుత్వంలో తామే అన్ని అన్నట్లు వ్యవహరించి బులుగు రంగులు పూసుకొని పనిచేసిన అధికారులు కొందరు నేడు కూటమి ప్రభుత్వంలో పరుగులు తీసేందుకు నీళ్ల నములుతున్నారు. ఇందుకు కారణం గతంలో సదరు అధికారుల చేసిన తప్పిదాలు కూటమి ప్రభుత్వం

మిగతా 8లో




# డిజే 'మెగా జాబ్‌మేళా'కు విశేష స్పందన

- 38 కంపెనీలు, 3 వేల మందికిపైగా నిరుద్యోగ యువత హాజరు
- 1262 మంది ఉద్యోగాలకు ఎంపిక
- నిరుద్యోగ యువత ఉపాధి లక్ష్యంగా జాబ్‌మేళా: ఎమ్మెల్యే దామచర్ల
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: దామచర్ల అనీషా






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలులో చేపట్టిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఏ1 ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వేళాకు వేలాదిగా నిరుద్యోగ యువత తరలివచ్చారు. ముందుగా జాబ్ మేళాను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. షార్ప్ ఇండియా వారి సహకారంతో సుమారుగా 38 కంపెనీ ప్రతినిధులు మేళాలో పాల్గొన్నారు. 3650 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన జాబ్ మేళాలో 1262 మంది ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. వారికి ఒంగోలు

మిగతా 3లో




జననం: 05-07-1981

మరణం : 20-10-2024

**కీ.శే.కూనం అనిల్‌రెడ్డి గారు,** బద్దిపూడి గ్రామ సర్పంచ్

కుటుంబ ఆకాంక్షలను, బరువు
బాధ్యతలను మధ్యలోనే మా అందరికీ అప్పగించి...
తిరిగి రాని లోకానికి పయనం అయ్యావు.

నీవు లేని లోటు మాలో తీవ్ర వేదన మిగిల్చినా...
నీ ధైర్యం... నీ రాజనీతి... నీ సేవా గుణం మా అందరికీ ఆదర్శం...

ఊరి కోసం తపించే తండ్రికి తగ్గ తనయుడా...
నీ ఆశయాలను పూర్తి చేసే శక్తిని ధైర్యాన్ని
ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తూ...

ఉలవపాడు (మం), బద్దిపూడి గ్రామ సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...

**దశ దినకర్మ - సంతాప సభ**

తేది.07-11-2024 గురువారం ఉ.గం.10.30ని॥లకు
ఉలవపాడు (మం), బద్దిపూడి గ్రామంలోని మా స్వగృహము నందు

ఆహ్వానించువారు : **కుటుంబసభ్యులు**

## మళ్లీ విధులలోకి తీసుకోవాలి: సీపీఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానా లు నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు సిపిఐ పార్టీ సీనియర్ నాయ కులు జెల్ది భాగ్య శ్రీధర్. సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశం శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 2.60 లక్షల మంది వాలంటీర్లను కొనసాగించాలని కోరా రు.మీరు అధికారం చేపట్టిన నాటి నుండి వాలంటీర్లకు ఉద్యోగభద్రత కరువై ఆందోళన చెందుతున్నారని తెలి పారు.గత ఎన్నికల సందర్భంగా మీరు ఇచ్చిన హామీ మే రకు వాలంటీర్ల వేతనాన్ని రూ.10 వేలకు పెంచి ఇవ్వా లని డిమాండ్ చేశారు. 5 నెలలుగా బకాయిపడ్డ వేతనాలను చెల్లిం చకుంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## పాలనకు స్వస్తి పలికి కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన కు స్వస్తి పలికి వైసీపీ నాయకులపై కక్షాసాదింపులకు దిగుతున్నదని వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు లంక శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం వేమూరులో విలేకరులతో ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పరిపాలపై దృష్టి సారించకుండా కేవలం కక్షాదింపులకు పునుకుం టుందన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉండే కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ భయబ్రాం తులకు గురి చేస్తుందని విమర్శించారు.వేమూరు నియో జకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు భయపడే ప్రసక్తే లేదని లంక శ్రీనివాసరావు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో పరిపాలనపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చాలని శ్రీనివాసరావు హితవు పలికారు.

## ఆర్ యస్ కె ద్వారా సబ్సిడీపై శనగలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: 25% సబ్సిడీపై శనగలు ఆర్ యస్ కె ల ద్వారా సరఫరా చేస్తామని వ్యవసాయాధికారి కు మారి చెప్పారు.బుదవారం కొణిదెన,రాజుపాలెం గ్రామాల లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చా రు.ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ జెజి 11 రకం సబ్సిడీ పోను క్వింటాలుకు 7050/- లు మరియు కెఏకె 2 రకం 9075/- లు రైతు వాటాగా కట్టాలని చెప్పారు. ప్రత్తి రైతు లు సీసీఐ లో మద్దతు ధరకు అమ్ముకొనుటకు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.రబీలో పండించే పంటలు వరి,మొక్కజొన్న, శనగ, మినుము, పె సర,పంటలకు రైతులు ప్రీమియం కట్టి భీమా చేయి ంచు కోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎఈఓ వంశీ, మార్కె టింగ్ ప్రతినిధి సురేష్,ఎంపిఈఓ గుణ శేఖర్ పాల్గొన్నారు.

## పొగాకు మూటనారదొర 5000



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో అధిక శాతం వ్యవసాయంపై జీవిస్తూ ఉంటారు అయితే ఎక్కువగా ఈ మండలంలో పొగాకు సెనగ వరి కంది పత్తి పంటలు సాగు చేస్తుంటారు అయితే ప్రస్తుతం జరు గుమల్లి వావిలేటిపాడు చిలుకూరుపాడు పైడిపాడు కామే పల్లి పొగాకు నారు సాగు చేశారు ప్రస్తుతం పొగాకు ముతా ధర 5000 పలుకుతుందని రైతులు చెబుతున్నారు. ఒక ఎకరాకు బోనాలు దొడ్డి సాగు చేయాలంటే మూడు లక్ష ల వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు. అ యితే పొగనారు కనుక్కొని గ్రామాల్లో రైతులు పొగ మొ క్కలు వేసే కార్యక్రమంలో బిజీలో నిమగ్నమయ్యారు.

## ఇలాంటి సంఘటనలు పునరావతం రాకుండా చూడాలి: మాజీ ఎంపీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈ నెల రెండో తేదీన నిజాం పట్నం గోకర్ణ మఠం లోనే ఉన్న రాయల్ మెరైన్ రొయ్యల కంపెనీలో పనిచేసే కార్మికులకు ప్రమాధవశాత్తో గ్యాస్ లీక్ అయ్యి ఆవాసన పీల్చుకున్నకార్మికులు అస్తవ్యవస్థకు గురై ప్రభుత్వం వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం విధేయతమే ఈ సందర్భముగా మాజీ రాజ్యసభ సభ్యుడు, టిడిపి నేత మోపిదేవి వెంకటరమణరావు బుధవారం గోకర్ణ మఠం రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీని సందర్శించారు. అక్కడ జరిగిన ప్రమాదాన్ని కార్మికులను, సిబ్బందిని ఫైర్ యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల మంది కార్మికులు పనిచే స్తున్న ఫ్యాక్టరీలో అజాగ్రత్తగా ఉండరాదనారు కార్మికులక జరిగిన అపారమైన సంఘటన బాధాకరమని ఆయన కలత చెందారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుం దన్నారు. ఆయన వెంట ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, మాజీ జడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, బోట్లు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఉన్నవ వెంకటేశ్వర్లు, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, రొయ్యల కంపెనీ మేనేజ్మెంట్ సిబ్బంది, ఉన్నారు.

## పారిశుద్యం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ పారి శుద్యం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని పంచాయితీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు కోరారు.రేపల్లె మండలం లోని పేటేరు గ్రామ పంచాయతీ లో పారిశుధ్యం,పరిశుభ్రత, పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా బుదవారం పంచాయితీ శానిటేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్య దర్శి దాసరి మాట్లాడుతూ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వీధులకు ఇరువైపు లా వున్న చెత్తను తీపించి,శుభ్రం చేపించారు. స్కూల్ అవర ణలో,అంగన్వాడీ కేంద్రంలో,పల్లే ప్రకృతి వనం లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పిచ్చి మొక్కలను,చెత్తను దగ్గరుండి శుభ్రం చేపించారు.గ్రామంలో తడి పొడి చేత నిర్వహణ పై గ్రామ స్తులకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ సేకరించిన త డి పొడి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి పొడి చెత్తను, తడి చెత్తను వేరు చేసి తడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువు త యారు చేయవచ్చన్నారు. మాజీ సర్పంచ్లు శాస్త్రి, గోలి రా మ శేషగిరిరావు, మాజీ ఉప సర్పంచ్ ఆరే పల్లి వీరబాబు, నాగరాజు, రవి కిరణ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు సేవ రంగంలో ముందుండాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం దాసు సూచించారు. బుధవారం స్థానిక శ్రీ ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్. ఎస్.ఎస విభాగం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సమగ్ర వైద్యశాల నందు విద్యార్థులచే శ్రమదానం నిర్వహిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుతున్న సంఘటనపై అవగాహన కలిగి అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత లో గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలలో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు సేవా కార్యక్రమంలో పాల్గొన్న టం మంచి విషయం అని అభినందించారు. పట్టణాల పరిశుభ్రతకు శ్రమదానం చేయటం గర్వించదగిన విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్. ఎస్.ఎస్. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల మిస్సింగ్ క్రెడిట్ సమస్యను పరిష్కరించాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ అనంతరం నియామకమైన ప్రభుత్వ ఉద్యో గులు మిస్సింగ్ క్రెడిట్స్ సమస్య ఎదుర్కోవడం జరుగుతు న్నదని నెలనెలా ప్రభుత్వ ఉద్యోగి జీతం నుండి 10శాతం సొమ్ము మినహాయించుకుంటున్నారని, కానీ ప్రభుత్వ వా టా 10శాతం సొమ్ము జమ కాక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతున్నదని బాపట్ల జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు. మరీ ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు,ఇటీవల ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా 010 కింద జీతాలు తీసుకోవడం జరుగుతున్నదని, గతంలో వారికి సిపిఎస్ అమౌంట్ జమ కాకపోవడం వల్ల కూడా ఇబ్బందులు ఎదుర్కో వడం జరుగుతుం దన్నారు.కావున వెంటనే వారి ఖాతాల్లో సిపిఎస్ మిస్సింగ్ క్రెడిట్స్ అమౌంట్ జమ చేయాలన్నారు.అదేవిధంగా సకాలంలో సిపిఎస్ ఉద్యోగుల 10శాతం ప్రభుత్వ వాటాను ప్రభుత్వం విడుదల చేయాలని మురళీమోహన్ కోరారు.

## నిరక్షరాసులను అక్షరాసులుగా మహిళా వాలంటీర్లకు శిక్షణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిరక్షరాస మహిళలను అక్షరా సులుగా చేయడమే వాలం ట్రీల బాధ్యత అని ఎంపీ డీవో నర్రా నాగలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేం ద్రమైన నిజాంపట్నం వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్ర మానికి ఎంపీడీవో అధ్యక్షతన కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ వయోజన విద్య వారిఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పా టు చేయడం జరిగిందన్నారు వయోజనులు అంటే వయసు పైబడిన వారికి చదువు లేని మహిళలకు అక్షరాసులుగా తీర్చిదిద్దడంమే అన్నారు. ఏపిఎం డి. మస్తాన్ రావు మాట్లాడు తూ నిరక్షరాశులను అక్షరాసులుగా చేయు టకు వాలం టీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, అంగన్వాడీ సూపర్వైజర్ బి. .జ్యోతిలక్ష్మి, సీసీలు జి .శేషగి రిరావు, జి. శేషవతారం, కె గాంధీ, అకౌంటెండ్ డి .నాగలక్ష్మి, డ్వాక్రా మహిళలు తదితరులు ఉన్నారు.

## ఎంఈఓ సామ్యూల్ జాన్ ని సన్మానించిన వెంకటయ్య, యంగయ్య



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల విద్యా శాఖ అధికారిగా పనిచేస్తూ మార్కాపురం డిప్యూటీ డి ఈ ఓ పదోన్నతి పొందిన బిరేళ్ళ సామ్యూల్ జాన్ నీ వెలుగు ఏపిఎం నూనె వెంకటయ్య,నాయుడుపాలెం ఎంపీటీసీ యంగయ్య పెన్ పవర్ రిపోర్టర్ ఏసోబు,సూర్య రిపోర్టర్ గురవయ్య ,వార్త రిపోర్టర్ నాగేంద్రబాబు,న్యూస్ ఇండియా రిపోర్టర్ టైటాన్ బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో కలసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ప్రగాఢ సంతాపం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాం ప ట్నం గ్రామానికి చెందిన జైనుల్లా ఖాన్ సతీమణి మాఫీరా ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ను మాజీ ఎంపీ, టిడిపి నేత మోపిదేవి వెంకటరమణరావు బుధవారం సంద ర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ మోపిదేవి విజ యనిర్మల హరినాథ్ బాబు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు (కే వి ఆర్) తదితరులు ఉన్నారు.

## కొండేపి మండల కార్యదర్శిగా మల్లెల కొండయ్య

కొండేపి,మేజర్‌న్యూస్: కొండేపి లో బుధ వారం జరిగిన సిపిఎం మండల ఏడవ మహాసభ మల్లెల కొండయ్యను సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు మండల కమిటీ సభ్యులుగా కేజీ మస్తాన్ ముప్పరాజు చిన్న బ్రహ్మ య్య అంగలకుర్తి సూరిబాబు వి.రూబేన్ ఏ విశ్రాంత లక్క పోగు పరిశుద్ధ రావు పారాబత్తిని శ్రీనివాసరావు మల్లెల చిన్న పేతురు ఎంపికైనట్లు తెలిపారు

## వీర్యం ద్వారా లింగ నిర్ధారిత పుట్టిన దూడల ప్రదర్శన



కొల్లూరు,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన కొల్లూరు లోనిపశువైద్యశాలలో లింగ నిర్ధారిత వీర్యము ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన బుధవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏపీ ఎల్ డి ఏ సీఈవో డా శ్రీనివాసరావు కృషి విజ్ఞాన కేంద్రం నుండి డాక్టర్ యుగంధర్ గుంటూరు జిల్లా జాయింట్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలం లోని భీమవరం గ్రామంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు సమన్వ యంతో ఆర్.ఎస్.కె లో రైతు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త జి ప్రసాద్ మాట్లాడుతూ మామిడి వరి పం టల్లో మొగ్గ దశ నుండి పిందె దశ,కాయ దశ వరకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు పవర్ పాయి ంట్ ప్రజెంటేషన్ ఇచ్చా రు. ఉలవపడు మామిడికి, ట్యాగ్ గుర్తిం పుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉ ద్యానవన అధికారులు బి తిరుమల జ్యో తి,జ్యోతి మాట్లాడుతూ పంటల్లో తీసు కోవ లసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఆర్.ఎస్.కె సిబ్బంది వెం కటరావు,శ్రీ చరిత,రైతులు పాల్గొన్నారు.






# డిజే 'మెగా జాబ్‌మేళా'కు విశేష స్పందన

**మొదటి పేజీ తరువాయి** శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ చేతుల మీదగా ఆఫర్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

చదువుకున్న ప్రతీ ఒక్కరూ ఏదొక ఉద్యోగం చేసుకుంటూ తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలన్నారు. ఎక్కవ సంఖ్యలో తన వద్దకు ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, అందుచేతనే ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళాను పెట్టానన్నారు. మళ్లీ 4 నెలల తర్వాత జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామని, తప్పకుండా నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని దామచర్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, దామచర్ల కుమార్తె దామచర్ల అనిషా లక్ష్మి, కంపెనీ ప్రతినిధులు, షార్ప్ ఇండియా అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ అనే అంశం మీద రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.బాలమ్మ, జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు, కనిగిరి డియల్డివో శ్రీనివాసరెడ్డి, ఆప్రిడ్ విజయవాడ నుండి డిప్యూటీ డైరెక్టర్ రామనాధం పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవి మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి అందరూ మండల అభివృద్ధి అధికారులు, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జల్ అసిస్టెంట్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిగణలోకి తీసుకొని మీరు రూపొందించే ప్రణాళికలు ప్రాధాన్యత క్రమములో పనులు చేపట్టే విధముగా ఉండాలి. రాబోవు ఆర్థిక సంవత్సరములులో అందరు ప్రభుత్వ సూచనలు పాటించి గ్రామ సభలు నిర్వహించి గ్రామ, మండల, జిల్లా,అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయవలసినదిగా తెలిపియున్నారు. ఈ నెల 7, 8 రెండు రోజులు మిగిలిన 28 మండలాల్లోని మండల అభివృద్ధి అధికారులు, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డీజటల్ అసిస్టెంట్‌లు, తప్పనిసరిగ హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు వేడుకలు




కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం లోని కోటారెడ్డినగర్‌లో ఉన్న శ్రీచైతన్య హైస్కూలులో శ్రీ చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి సురేష్, డీన్ జి బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, 10క్లాస్ ఇంచార్జ్ మోహన్‌రావు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మొక్కజొన్నలో కత్తెర పురుగుపై అప్రమత్తంగా ఉండాలి

అద్దంకి మేజర్‌న్యూస్: మొక్కజొన్నలో కత్తెర పురుగు పై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. అద్దంకి పట్టణం దామా వారి పాలెం లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్కజొన్న లో అక్కడక్కడ కత్తెర పురుగు పైరునీ నష్టపరచడం గమనించడం జరిగిందన్నారు. దీని నివారణ కొరకు ఇమామెక్టన్ బెంజోయేట్ 5శాతం, ఎస్.జి 0.5 ఎంఎల్, లేదా స్పైనోశాడ్ 45శాతం ఎస్.సీ 0.3 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. మందులు పిచికారీ చేసుకునేటప్పుడు మొవ్వ సుడులు బాగా తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. శనగ,మొక్కజొన్న,మినుము, వరి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా చేయించుకోవాలని సూచించారు. రాయితీ పై శనగ విత్తనాలు సిద్ధం గా ఉన్నాయని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రం లో ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు పాలడుగు శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, దామా శ్రీనివాసరావు, దామా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థినులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్భాగాంధి విద్యాలయంలో బుధవారం విద్యార్థినులకు పోలీసు, న్యాయ చట్టాలు రక్షణపై స్థానిక యస్ఐ ఆర్.సుమన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలికలు బయటకు వెళ్ళినపుడు అప్రమత్తంగా ఉండి తగుజాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామాలలో తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించాలని అపరిచిత వ్యక్తులతో దూరంగా ఉండాలని ఏదైనా అనుమానం ఉన్నయెడల వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.

అదేవిధంగా విద్యార్థినులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించి విద్యాలయంకు అధ్యాపక సిబ్బందికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళపై అఘాయిత్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పార్వతీపురానికి చెందిన మతిస్థిమితం లేని మహిళపై వేటపాలెం ప్రాంతానికి చెందిన మర్రి సుబ్బారెడ్డి అనే అతను అఘాయిత్యానికి పాల్పడిన సంఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మతిస్థిమితం లేని మహిళపై అతను అఘాయిత్యం చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. బాధిత మహిళ బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## 5 బస్తాలు రేషన్ బియ్యం స్వాధీనం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల పంచాయతీ పరిధిలో ని కమ్మ వారి పాలెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 5 బస్తాలు రేషన్ బియ్యం ను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఆ గ్రామానికి చెందిన వరగని అబ్రహం ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. బియ్యం ఏవిధంగా వచ్చినవి అని అబ్రహం ఆర్.ఐ.మూర్తి, వి.ఆర్.ఓ పెద్దన్న ప్రశ్నించగా ఎం.డీ.యు వాహనం ఆపరేటర్ అంబటి కోటి రెడ్డి, హెల్పేర్ మల్లిఖార్జున రెడ్డి నిల్వ ఉంచినట్లు తెలిపారు.

పంచనామా నిర్వహించి బియ్యంను వి.ఆర్.ఓ అప్పగించునున్నట్లు ఆర్.ఐ.మూర్తి తెలిపారు.

## లారీ- ఆటో డి వ్యక్తికి తీవ్ర గాయాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మలపాడు గ్రామ శివారులో అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద అడ్డ రోడ్డు నుండి అద్దంకి వైపు వెళ్తున్న లారీ ఆటోను ఢీకొనగా ఆటోలోని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఏల్చూరు గ్రామానికి చెందిన మంద ఇస్సాకు కు తీవ్ర గాయాలయ్యాయి నాన్ ఎక్స్ప్రెస్ వే అంబులెన్స్ వారు బాధితుడుని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


**ఒంగోలు నగరపాలకసంస్థ**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం

152/2024-25 నుండి 155/2024-25 వరకు, తేది. 06.11.2024

| | | 152 నుండి 154/2024-25 | 155/2024-25 |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 3 | 1 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ.21.47 లక్షలు | రూ.10.00 లక్షలు |
| 3. | టెండర్ షెడ్యూల్ లభ్యమగు తేది | 07.11.2024 సాయంత్రం 4.00 గం.నుండి | 07.11.2024 సాయంత్రం 4.00 గం.నుండి |
| 4. | బిడ్స్ సమర్పించు ఆఖరు తేది | 11.11.2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 14.11.2024 సాయంత్రం 4.15 గం.ల వరకు |

వివరములకు - www.apeprocurement.gov.in
Ph.No : 98499 06599

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
ఒంగోలు నగరపాలకసంస్థ.

## పెండింగ్ బిల్లుల విడుదలకు ఆమోదంతో
# ఎంతోమందికి న్యాయం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదలకు పచ్చ జెండాతో ఎంతోమందికి న్యాయం జరగబోతోందన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కీలకమైన ఆ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2014-15 నుంచి 2018-19 మధ్య పనులు చేసి, బిల్లులు రాక ఇంతకాలం ఎన్నో అవస్థలు పడుతున్న కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లకి ఇది ఊపిరి నిలిపే శుభవార్తగా పేర్కొన్నారు ఆమె. బుధ వారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో ఈ మేరకు నీరు చెట్టు పనుల బకాయిల చెల్లింపులు చేయాలన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞ తలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో మంది అప్పులు తెచ్చి మరీ పనులు చేసినా జగన్ ప్రభుత్వ కక్ష సాధింపుల కారణంగా బిల్లులు నిలిపివే యడంతో ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు కూడా చూడాల్సిన వచ్చిందని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో జగన్ ప్రభుత్వం రావడంతోనే నీరు చెట్టు కింద పనులు చేసిన వారికి కష్టాలు మొదల య్యాయని, సుమారు రూ. 1,216.84కోట్ల బిల్లులు చెల్లించకూడదనే దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. తర్వాత కోర్టు కేసులతో మెట్టుదిగినా విజిలెన్స్ తనిఖీల పేరుతో వేధింపులకు పాల్పడి బిల్లులన్నీ పెండింగ్‌లో ఉంచారన్నారు. వాటికి సంబం ధించి కూటమి ప్రభుత్వం రాగానే ఆగస్టులో రూ.256 కోట్లు కేటాయించారని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.ఇప్పుడు మంత్రివర్గం ఆమోదంతో మిగిలిన బకా యిలు కూడా చెల్లింపులు చేసే అవకాశం వచ్చిందన్నారు. జగన్ పాలనలో మరీ ముఖ్యం గా తెలుగుదేశం పార్టీ మద్దతు దారు లు, సాను భూతిప రులను దారు ణంగా ఇబ్బంది లకు గురిచే శారని, కోలుకోలేని స్థాయిలో దెబ్బతీశా రన్నారు. ఇంత కాలంగా అందరి ఎదురుచూ పులకు మోక్షం లభించి ఫలితం దక్కుతున్నదందుకు సంతోషం గా ఉందన్నారు. ఇదే సమయంలో నీరుచెట్టు పనులు తిరిగి ప్రారంభి.ంచాలన్న నిర్ణయంతో అందరికీ మళ్లీ మేలు జరిగే అవకాశం వస్తుందన్నారు. అలానే మంత్రివర్గం ఆమో దం పొందిన భూకబ్జా నిరోధక చట్టంతో ఇంతకాలంగా పేట్రేగిపోయిన కబ్జాకోరులకు ముకుతాడు పడుతుంద న్నారు. కొత్త చట్టం ప్రకారం ఆక్రమణ దారులకు 10-14 ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉండడంతో భూఆక్రమల ఆలోచనలు రావాలంటే భయం పుట్టే అవ కాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్‌కు కూటమి ప్రభుత్వానికి ఇదే తేడా అని ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. వాళ్ళ తీసుకుని వచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రజల ఆస్తులను తన్నుకు పోయేలా ఉంటే, దానిని రద్దు చేయడంతో పాటు సీఎం చంద్రబాబు ఇలా కబ్జాల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకుని రావడం ద్వారా ప్రజల్లో వారి ఆస్తులు వారివే అనే నమ్మకాన్ని పెంచడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు.

## ఆధార్, రేషన్ కార్డుల మంజూరుకు కలెక్టర్ ఆదేశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆధార్, రేషన్ కార్డుల మంజూరుపై మండల తహసిల్దార్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ఆధార్ కార్డులు లేక ఎవ్వరూ నష్టపోతున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ చేరవేయడమే లక్ష్యంగా అధికా రులు పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, డి ఎల్ డి ఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చం నాయుడును కలిసిన టీడీపీ నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు దర్శి టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీలో కష్ట పడి బాగా పని చేసిన వారికి మంచి గుర్తింపు వుంటుంది అని మంత్రి అచ్చం నాయుడు అన్నారు అని టిడిపి నాయకులు తెలిపారు. మంత్రిని జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు పరిటాల సురేష్, శ్రీను, సుబ్బా రావు, రాంబాబు కలిశారు. అనంతరం మంత్రిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మోచేతి మడుగు దొంకను పరిశీలించిన సబ్ కలెక్టర్ తిరుమణి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని భీమవరం గ్రామ స్మశానం నుండి మోచేతి మడుగు వరకు ఉన్న డొంక సర్వేనెంబర్ 355, 245లో డొంక ఆక్రమణను సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజిత బుధవారం పరిశీలించారు. ఈ డొంకలో పెద్ద ఎత్తున ఆక్రమణలు ఉన్నాయని కొందరు ఫిర్యాదు చేయడంతో సబ్ కలెక్టర్ పరిశీలనకు వచ్చారు. డొంక ఆక్రమణను వెంటనే తొలగించాలని తహశీల్దార్ వి.లావణ్య కు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఆక్రమణను తొలగించిన తరువాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రోడ్డు వేయాలని సబ్ కలెక్టర్ తహశీల్దార్‌కు సూచించారు.

## కలెక్టర్‌ను కలిసిన డీఆర్ఓ, ఫుడ్ కమిషన్ చైర్మన్




బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన రెవెన్యూ అధికారి జి గం గాధర్ గౌడ్ బాపట్ల జిల్లా కలెక్టర్ కె.వి మురళిని మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేసి అనంతరం విధులలో చేరారు. ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాపరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## కొమ్మవరం చెరువు రూ.15.60 లక్షలు పాట

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర పంచాయతీ పరిధిలోని కొమ్మవరం, ఈదర చేపల చెరువు లకు డిఎల్‌పిఓ పద్మ ఆధ్వర్యంలో బుధవారం వేలంపాట నిర్వహించారు. ముందుగా కొమ్మవరం చేపల చెరువు వేలంపాట నిర్వహించారు ఐదుగురు రూ.5లక్షల డిపాజిట్ చెల్లించి వేలంపాటలు పాల్గొన్నారు. గ్రామ సెక్రెటరీ శ్రీనివా సరావు వేలం పాట నిర్వహించగా ఈదర గ్రామానికి చెందిన బొరెడ్డి వెంకటనారాయణరెడ్డి రూ.15.60 లక్షలకు పాట పాడి కొమ్మవరం చెరువును దక్కించుకున్నాడు. ఆ చెరువులో మూడు సంవత్సరాల పాటు చేపలు పెంచుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# ఆర్‌డిఎస్‌ఎస్ స్కీమ్ పనులకు శంకుస్థాపన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని కలుజు వ్వాలపాడు గ్రామం లోకేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూరల్ డెవలప్ మెంట్ సెక్టార్ స్కీమ్ విద్యుత్ లైన్ల ఏర్పాటు కు శంకుస్థాపన చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ రంగానికి, వినియోగ దారునికి వేరు చేస్తూ ఇద్దరికీ అంతరాయం కలగకుండా త్రి ఫేస్ లైన్ అనేది లాగడం జరుగుతుందని, సపరేట్ ఫీడర్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చెయ్యటమే ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ఉద్దేశం అని మండలం లో అన్ని గ్రామాల లో త్వరలో ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ ద్వారా సపరేట్ ఫీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ రంగం లో పెను మార్పు లు తీసుకొచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తా మని అన్నారు,అనంతరం విద్యుత్ డి ఈ పి వి నాగేశ్వ రావు మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ 2024-25 నాటికి మొత్తం సాంకేతిక & వాణిజ్య (AT&C) నష్టాలను పాన్-ఇండియా స్థాయిలకు 12-15% మరియు సరాసరి సరఫరా ఖర్చు (ACS)-సగటు రాబడి గ్రహించిన (ARR) అంతరాన్ని సున్నాకి తగ్గించడం ఈ పథకం లక్ష్యం.పథకం రెండు ప్రధాన భాగాలను కలిగి ఉంది: పార్ట్ %A% ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్ %&% సిస్టమ్ మీటరింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క అప్‌గ్రేడేషన్ మరియు పార్ట్ %B% కోసం ఆర్థిక మద్దతు - శిక్షణ %&% సామర్థ్య పెంపు మరియు ఇతర ఎనేబుల్ %&% సపోర్టింగ్ యాక్టివిటీస్. డిస్కామ్‌లకు డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడేషన్ కోసం స్కీమ్ ఏర్పాటు చేసారని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏ డి సియా నాయక్, ఏ ఈ హనుమానాయక్, కన్స్ట్రక్షన్ ఏ డి సత్యనారాయణ, ఏ ఈ మురళి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాకర్ల శ్రీను కలుజువ్వాలపాడు పంచాయతీ టీడీపీ నాయకులు రావి కపిల్ రెడ్డి,మాజీ ఎంపీపీ పులివేముల యేసుదాసు, మేకల అచ్చిరెడ్డి, మేకల నాగార్జున రెడ్డి, టి రామకృష్ణ రెడ్డి, కూనపులి మహేష్, టి శ్రీను,ఈర్ల గురవయ్య, తిరుపతయ్య తాడి నారా యణ రెడ్డి, షేక్ రజాక్, భాషా పతి,మరి యా దాసు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## యన్‌యస్‌యస్ కార్యక్రమం ప్రారంభించిన కదిరి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబు రావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విద్యాభ్యాసనలో భాగంగా ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచనలమేరకు జాతీయ సేవాపథకం కార్యక్రమాన్ని బుధవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనం తరం మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో వ్యవసా య రంగాన్ని అభివృద్ధి చేసి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయ కళాశాలను స్థాపించి నట్లు అన్నారు. అదేవిధంగా వ్యవసాయ విద్యను అభ్యసి స్తున్న విద్యార్థుల తమశిక్షణలో భాగంగా జాతీయ సేవాపథకం కింద వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలకు సంభదించి సలహాలు సూచనలు అధిక దిగుబడి సాధించడానికి తెగుళ్ల నివారణకు తీసుకోవ లసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని విద్యార్థుల కు సూచించారు. అంతేకాకుండా రైతులకు అందుబా టులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ల్యాబ్స్ ఉన్నట్లు రైతులు విత్తనశుద్ధి,నేలసారవంత పరీక్షలు నిర్వహించబ డునని రైతులు గ్రామస్థులు అవకాశాలు వినియోగించు కోవాలని విద్యార్థులు సేంద్రీయ ఎరువులతో పండించిన ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వర్మీకంపోస్టు ఎరువులు, ట్రైకోడెర్మాట్ పౌడర్ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి,ఉద్యానకళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, షేక్ బుజ్జి(సర్పంచ్), ప్రోగ్రాం ఇంచార్జి,అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య, హరీష్, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎస్‌కెబిఎన్‌యం ఐటిఐ కళాశాల, చీరాల నందు జాబ్ మేళా నిర్వహిం చడం జరిగినది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన, అమర రాజా బ్యాటరీస్, ఎస్.బి.ఐ. క్రెడిట్ కార్డ్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, రాయల్ మెరైన్ కంపెనీ ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు (68) మంది హాజరుకాగా వారిలో 37 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్ర ణయ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథి గా నాదెండ్ల కోటేశ్వర రావు మాట్లాడుతూ నైపుణ్య భివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళాలను శిక్షణా తరగతు లను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరై న యువత అందరూ వారి వారి విద్యార్హత, వారి అనుభ వాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానా లు పొందాలని తెలియజేశారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ మాట్లాడు తూ కళాశాలలో ఇప్పటికే ఇటువంటి జాబ్ మేళాలను నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యో గ అవకాశాలను కల్పించామని తెలియజేశారు. ఈ కార్య క్రమానికి జిల్లా ఉపాధి అధికారి బి.శ్రీనివాస్, యంగ్ ప్రొఫెషనల్ ఈ.హరిక సౌగంధి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్స్ ఎం.హరిక, పి.వినోద్, కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విగ్రహ ప్రతిష్టలో దామచర్ల పూర్ణచంద్రరావు



కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండేపి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ గంగా పార్వతీ పరమేశ్వరుల ఆలయం నందు ఉత్సవ విగ్రహాలు వినా యక స్వామి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించిన సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో తేదేపా సీనియర్ నాయ కులు దామచర్ల పూర్ణచంద్రరావు, మాజి ఏయంసి చైర్మ న్ జి.రామయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, మార్కెట్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా యువత అధికార ప్రతినిధి నేతి రవికుమార్, పమిడిపాటి దీపు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల గ్రామ తెలుగుదేశం నాయకులు, మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుస్తాం





## ఆర్‌డిఎస్ఎస్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద యాచవరం గ్రామంలో బుధవారం ఆర్‌డిఎస్ఎస్ పనులను మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. మండలంలోని పెద్దయాచవరం గ్రామంలోని స్థానిక రామాలయం దేవస్థానం సమీపంలో ఈ కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా గ్రామాల్లో నూతనంగా కరెంట్ స్తంభాలను వేసి గ్రామాల్లో కొత్త లైన్లను వేస్తారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రైతుల ఉన్నతే ప్రభుత్వ ఎజెండా అని అందుకే గ్రామాల్లో మరియు రైతుల కళ్ళల్లో ఆనందం నింపేందుకు ఈ ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా నూతన కరెంటు లైన్లను ఏర్పాటు చేస్తామని తద్వారా రైతుల పొలాలకు గ్రామాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని భావించి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అన్ని గ్రామాల్లో ఈ పథకం ద్వారా నూతన కరెంట్ లైన్లను ఏర్పాటు చేయాలని సూచించారని ముఖ్యమంత్రి సూచనల మేరకు నిరంతరం కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాట ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండలంలోని, గ్రామంలోని తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటుతో తీరనున్న విద్యుత్ సమస్య :ఎమ్మెల్యే కందుల



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొత్త విద్యుత్తు లైను స్తంభాలు ఏర్పాటుతో కాలనీవాసులకు విద్యుత్తు సమస్య తీరనున్నందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చౌటుపల్లి ఎస్సీ కాలనీలో ఆర్డిఎస్ఎస్ పథకం కింద కొత్త విద్యుత్ లైన్ స్తంభాలు ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేచిన విద్యుత్ లైన్ కావడం వల్ల తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటం దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నా దృశ్య కొత్తగా విద్యుత్ స్తంభాలు ,తీగలు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఉంటుందన్నారు.. దర్శి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఎం సూర్యగ్రహ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలని కోరారు.ఎమ్మెల్యే నారాయణరెడ్డి కృషి వల్ల ఏర్పాటు చేయటం జరుగుతుందని దీంతో కాలనీవాసుల కష్టాలు తీరుతాయ అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి మోహన్‌రావు, కన్ ట్రాక్షన్ ఏఈ రమేష్, ఎఈ వీరబ్రహ్మం, సబ్ ఇంజనీర్ రామకృష్ణ ,లైన్ ఇన్స్పెక్టర్ సామ్యూల్, టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు వి వెంకట్రామిరెడ్డి, తాతి రెడ్డివెంకటేశ్వర్ రెడ్డి ,కనకం నరసింహారావు, వెంకట నారాయణరెడ్డి, గొట్లగట్టు, సర్పంచి పెరిక సుక్ దేవ్, నాయకులు కుందూరు కాశిరెడ్డి, జవ్వాజిభాషాపతినాయుడు ముప్వ కాటంరాజు, రమణారెడ్డి పి వెంకటేశ్వరరెడ్డి సిరుగూరి యేసు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిసి కెమెరాలకు ఎమ్మెల్యే ఇంటూరికి నగదు అందజేసిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్

కందుకూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరులోని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కొరకు 3 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజనల్ అధికారి పి. బాలసుబ్రమణ్యం, కందుకూరు సర్కిల్‌ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు గోల్డ్‌మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పూరిమెట్ల వారి కళ్యాణంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం, నరవ గ్రామంలోని లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మండపంలో శ్రీ పూరిమెట్ల నరసింహాచార్యులు కుమారుడు చి. నవీన్‌కుమార్, వైష్ణవిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీల నిర్లక్ష్యం ప్రజలకు శాపం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభం పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీ లోనించి వచ్చే మురుగు నీరు కందులాపురం పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై నిలిచిపోవడంతో పాదచారులకు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని అతిపెద్దైన కంభం అర్బన్ కాలనీలో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో ఆ మురుగు నీరు అంతా సమీపంలోని రహదారిపై ప్రవహిస్తున్నది ఇక చిన్నపాటి వర్షం కురిసిన ఆ నీరు మురుగునీరుతో కలిసి ప్రధాన రహదారి కనిపించకుండా పోవడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ మురుగునీరు కందులాపురం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని ప్రధాన రహదారి పైకి ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పాదచారులు ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమీపంలో ఉండే పాఠశాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి రెండు కిలోమీటర్ల పరిధిలో ఉండే పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. కంటికి ఎదురుగు కనిపించే పాఠశాలకు వెళ్లాలంటే ఈ మరుగు నీటిలో నుంచి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు చుట్టూ రెండు కిలోమీటర్లు తిరిగి పాఠశాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా కంభం కందులపురం పంచాయతీ అధికారులు స్పందించి ప్రధాన రహదారిలో నిలిచిన మురుగునీరు తొలగించడమే కాకుండా మురుగునీరు వెళ్లేందుకు మురుకాలవలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# టీం డిజేఆర్-24 సోషల్ మీడియా లోగోను ఆవిష్కరించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టీం డిజేఆర్-24 సోషల్ మీడియా వింగ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ లోగోను ఆవిష్కరించారు. నిర్వహకులు కొమ్మినేని మస్తాన్ చౌదరిని దామచర్ల అభినందించారు.

పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు టిం డిజేఆర్ -24 ద్వారా సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తూ సమాజానికి తెలిసేలా చేయడం ఎంతో సంతోషదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉరవడితో ముందుకు సాగాలని మస్తాన్ చౌదరికి సూచించారు. ఈకార్యక్రమంలో టీం సభ్యులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఏఐసిఎస్ అథ్లెటిక్స్‌లో సత్తాసాటిన పీడి బాలరాజు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఏఐసీస్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ దొండపాటి బాలరాజు సత్తా చాటి రాష్ట్రస్థాయిలో ఓపెన్ కేటగిరీ 5 కిలోమీటర్ల పరుగు పందెం నందు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం తమ పాఠశాల పీడీ బాలరాజు పొందడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, రవి, నయోమి, బాల శేషుకుమారి, శంకర్‌రావు, నాగసుబ్బారావు, స్వర్ణశ్రీ, ఏలియా, జానీ, బాషా, గ్రామస్తులు అభినందనలు తెలియ చేయడం జరిగింది.

## అర్చకుల జీవితాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం: గోపీచంద్



బాపట్ల, మేజర్‌న్యూస్: 50000/- పైన ఆదాయం ఉన్న చిన్న దేవాలయాల అర్చకులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, దేవాలయాల మనుగడ నీ సుసాధ్యం చేస్తూ కనీస వేతనం 15000/- ఇవ్వాలి అని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బృందావనం గోపీచంద్ కృతజ్ఞతలు తెలియచేసారు. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు 3000 భృతి, ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం పదివేలకు పెంపు.చిన్న దేవాలయాల లో పని చేసే అర్చకులకు కనీస వేతనం లేక దేవాలయాలలో చేయలేక,రెండో పని చేతకాక నిర్వేదం లో ఉన్న అర్చకులకు ఎన్నికల సమయం మేనిఫెస్టో లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కున్న కూటమి ప్రభుత్వం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భముగా ఈ ఉత్తర్వులు జారీ చేయడం లో కీలక భూమిక పోషించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కి, జిల్లా లోని మంత్రులు అనగానీ సత్య ప్రసాద్ కు, గొట్టిపాటి రవికుమార్ కు, స్థానిక శాసన సభ్యులు నరేంద్ర వర్మ కి,పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కి, దేవాదాయ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నందివెలుగు శేష గిరి రావు, మెడూరి శ్రీనివాస మూర్తి, బృందావనం శ్రీను బాబు, గూడూరి శ్రీను బాబు, సత్యం బాబు, పరాశరం రమేష్ , అనంత చక్రవర్తి, చావలి సురేష్, వంశీ చంద్,అగ్నిహోత్రం వెంకట శేషాచార్యులు, యోగానంద ,బాలకృష్ణ, చక్ర పాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న గ్రాడ్యుయేట్ కి ఓటు ఇవ్వాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణ-గుంటూరు జిల్లాలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల గా నమోదు చేసుకున్న వారిలో అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ కు ఓటు హక్కును కల్పించాలని యుటిఎఫ్ భట్టిప్రోలు మండల అధ్యక్షులు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ కోరారు.బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు ఎం శ్రీనివాస రావుకు వినతి పత్రం అందించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇతర మండలాలలో ఎక్కడా లేని విధానం భట్టిప్రోలు మండలంలో ఓటర్ ఐడి కార్డ్ జిరాక్స్,జిరాక్స్ కాపీలమీద అభ్యర్థి సంతకం లేకపోవడం వలన కొంతమంది గ్రాడ్యుయేట్స్ తిప్పి పంపించిన సంఘటన మండలంలో చోటు చేసుకున్న నేపథ్యంలో ఆ కారణాలతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటుకు అప్లై చేసుకున్నా వారి అప్లికేషన్స్ ను తిరస్కరించకుండా వాటిని ఎంక్వయిరీ చేసి అర్హత ఉన్న వారికి ఓటు హక్కు కల్పించాలని వినతి పత్రంలో కోరామన్న రు.భారత రాజ్యాంగం ఓటు హక్కును అర్హత ఉన్న ప్రతి పౌరుడు కల్పించింది.దానిని ఉపయోగించుకునేందుకు గ్రాడ్యుయేట్ ఓటు కోసం అప్లై చేసుకున్న ప్రతి అభ్యర్థికి ఓటు హక్కును కల్పించే విధంగా మండల అధికారులు కూడా కృషి చేయాలని వారు కోరారు.

## ఇంటింటి జియో టాకింగ్ సర్వే ప్రారంభం



జరుగుమల్లి,మేజర్‌న్యూస్: జియో టాకింగ్ ప్రతి ఇంటింటికి సర్వే కార్యక్రమం ప్రారంభించినట్టు వావిలేటిపాడు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ సర్వే చేశారు ఈ సందర్భంగా ఆయన వావిలేటి పాడు గ్రామంలో ఒక హౌస్‌లో ఉన్న పేర్లను ఒక పేరు ఎన్నుకొని ఆ హౌస్ను జియో ట్యాగ్ చేస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# సీఎం నిర్ణయం క్రీడలకు మహర్దశ: కె పాల్ కుమార్




బాపట్ల, మేజర్‌న్యూస్: క్రీడాకారులకు వరాలు కురిపించే క్రీడా పాలసీ ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు క్రీడాకారులు, క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యా యులు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన క్రీడా పాలసీకి మద్దతుగా బుధవారం ఉదయం కెవికె స్టేడియం బాపట్ల నందు జిల్లా క్రీడాభివృద్ధికి అధికారి కె పాల్ కుమార్, క్రీడాకారులు, కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు థాంక్యూ సీఎం సార్ అంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్ కమార్ మాట్లాడుతూ ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు ఏడు కోట్ల రూపాయల గౌరవ నజరానా ప్రకటించడం అభినందనీ యమని ఆసియా, జాతీయ క్రీడలలో పథకాలు సాధించిన విజేతలకు భారీ ప్రోత్సాహకాలు అందజేయడం శుభ సూచకమని తెలియజేశారు, ఉద్యోగ నియామకాల్లో స్పోర్ట్స్ కోట 3 శాతం పెంపు హర్షనేమన్నారు. క్రీడాకారుల పట క్రీడారంగం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు కు ఉన్న నిబద్ధతకు నూతన క్రీడా పాలసీ అద్దం పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ షేక్ కరిముల్లా, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు కత్తి శ్రీనివాసరావు, తిరుపతిరావు, కుటుంబరావు, విష్ణు ప్రసాద్, కోటేశ్వరరావు, రాష్ట్ర కోకో సెక్రటరీ ఎం సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుదైనజన్యు వ్యాధితో అన్నదమ్ముల నరకయాతన



ఎర్రగొండపాలెం,మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లి గ్రామానికి చెందిన పిడికిటి ఆదెయ్య, వెంకటమ్మల ద్వితీయ, తృతీయ కుమారు లైన వెంకటేశ్వర్లు, గోవిందయ్యలు స్పైనో సెరిబెల్లర్ అటాక్సియా అనే అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్నారు. రోజురోజుకూ మృత్యుముఖానికి చేరువవుతున్నారు. అన్న దమ్ములు ఇద్దరికీ 14 సంవత్సరాల వయ సులో ఈ వ్యాధి సోకడం గమనార్హం. మేన రికపు వివాహం వల్ల ఈ వ్యాధి సంక్రమిం చిందని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి సోకిన వారికి మెదడు, అవయవాల మధ్యనియంత్రణ లోపిస్తుంది. దీని వల్ల నడకలో రోజురోజుకూ సమన్వయం కోల్పోవడం, చేతులు పట్టు కోల్పోవడం, మాటలు తడబడటం జరుగుతుంది. రోజులు గడిచేకొద్దీ ఈ సమ స్యలు మరింత తీవ్రమై మంచానికే పరిమిత మయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం అన్నదమ్ముల ఇద్దరిలో వెంకటేశ్వర్లు మంచానికే పరిమితమ య్యాడు. వీరి పెద్ద సోదరుడు అయిన పెద్ద వెంకటేశ్వర్లుకు కూడా ఈ వ్యాధి సోకే 30 సంవత్సరాల వయ సులో మరణిం చాడు. డిగ్రీ, టిటిసి చదివి డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనే కాంక్షలు ఉన్న గోవిందయ్య వ్యాధి తీవ్రత పెరగడంతో ఇంటికే పరిమిత మయ్యాడు. పలు ఆసుపత్రులకు వెళ్లినా చికిత్స లేదని చెప్పడంతో తీవ్ర నిరాశతో ఇంటికే పరిమితమయ్యాడు ఈ కుటుంబం ఆధునిక వైద్య చికిత్స సహాయం కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటోంది.

# విజయవంతంగా పూర్తి చేసిన ఎమ్మెల్సీ ఓటర్ నమోదు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు- అవగాహన కేంద్రాన్ని పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన రోజు నుండి చివరి రోజు అయినటువంటి 06/11/2024 వరకు అత్యధిక సంఖ్యలో పట్టభద్రులు పాల్గొని తమ ఓటును నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఓటు మన హక్కు ఓటు వేయటం మన బాధ్యత, కృష్ణ-గుంటూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆశయం మేరకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించడానికి సహకరించిన మండల సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అందరికీ ధన్యవాదములు తెలిపారు.ఈ సదస్సుని ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయం సిబ్బంది నర్ర గోపి,బాలకృష్ణ, ఐ టి డి పి సభ్యులు మట్లపూడి శశి కుమార్ కి ధన్యవాదములు తెలిపారు.

# పట్టుబడ్డ తెల్ల రాయి క్వారీ, పోక్రేయిన్ లారీ



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని పడమట వీరాయపాలెం రెవిన్యూ సర్వేనెంబర్ 8లో తెల్ల రాయి క్వాడ్జిని ప్రోక్రేయిన్ సహాయంతో గుర్తుతెలియని కొందరు గత రెండు రోజుల నుండి తవ్వి పలుకురాయిని బయటికి తీస్తుండగా సమాచారం అందుకున్న రెవిన్యూ అధికారులు బుధవారం వైట్ కోఆర్జి ఉన్న ప్రదేశానికి వెళ్లి వైట్ క్వార్జి ని సీజ్ చేసి ప్రో క్రీయిన్ ని లారీని పట్టుకున్నారు. వైట్ క్వార్జ్ రాయి కి మంచి గిరాకీ ఉండటంతో దుండగులు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎవరు చూడని చోట తమ పనిని పూర్తి చేసుకుంటారు. లారీలకు ఎక్కించి అటు రెవెన్యూ అధికారులు ఇటు మైనింగ్ వారి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు లేకుండా రాత్రులు చీకటి వ్యాపారాలు చేస్తుంటారు. కురిచేడు లో గత రెండు రోజుల నుంచి వైట్ క్వార్జ్ రాయిని ప్రత్యేక వ్యూహాలతో వీరాయ పాలెం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 8 లో సహాయంతో రాయిని తీసుకొని వెళ్ళటం చేస్తున్నారు. ఈ విషయం మం డల తాసిల్దార్ సరోజినీ కుమారి కి తెలియడంతో వెం టనే తమ రెవిన్యూ సిబ్బందిని పంపించి నిగా పెట్టి ఆ క్వారీని వారితో పాటుగా ని ప్రో క్రెయిన్ లారీని పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమ తులు లేకుండా ఎలాంటి పనులు చేసినా వారికి చర్యలు తప్పవని అలాగే ఈ మధ్యకాలంలో సర్వేనెంబర్ 8లో కొంతమంది వందల ఎకరాల ఆక్రమించుకొని సాగు చేసు కుని ఉన్నారని వారి మీద తగిన చర్యలు తీసుకుంటు న్నామని ఆమె తెలి పారు. కురిచేడు తాసిల్దార్ రజిని కుమారి వెంట ఆర్ఐ నాగరాజు, వీఆర్వో వీరాంజనేయులు, సర్వే గోపి రవిలు ఉన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెదకండ్లకగుంట జాళ్ళపాలెం గ్రామాలలో బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొగాకు సాగు చేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలు అయినటువంటి శనగ కంది బొబ్బర వంటి పప్పు జాతి పంటలను వేసుకోవాలని తెలియజేశారు పప్పు జాతి పంటల్లో సమగ్ర సస్యరక్షణలో భాగంగా వేసవిలో లోతు దుక్కులు చేసుకోవడం పురుగు తక్కువ ఆశించే జొన్న నువ్వులు వంటి ఇతర పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని తెలియజేశారు.

## నయాగరా ఇండస్ట్రీస్ అధినేత పోలిశెట్టి మృతి



రేపల్లే, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ పద్మశాలి పారిశ్రామి కవేత్త, ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత, నయాగరా ఫైల్స్ ఇండస్ట్రీస్ అధినేత లయన్ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు (92)మంగళవారం అర్ధరాత్రి పరమపదించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి పలువురు ప్రగాఢ సానుభూతి సంతాపాలను వ్యక్తం చేశారు.మాజీ రాజ్యసభ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిదేవి వెంకటరమణ రావు,గడ్డం రాధా కృష్ణమూర్తి, రేపల్లె పద్మశాలి సంఘం అధ్యక్షులు మునగాల నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి ఆర్.వి కాళేశ్వరరావు, సహాయ కార్యదర్శి జివి నాగేశ్వర రావు, కోశాధికారి న్యాయవాది జేఎస్ నాగరాజు, పద్మశాలియ ప్రొఫెషనల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, రేపల్లె పట్టణ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు, ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మేనేజర్ కే శోభన్‌బాబు, మాజీ అధ్య క్షులు కెవి నాంచారరావు, రేపల్లె మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరు శ్రీనివా సరావు, రేపల్లె లైన్స్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్యులు ఏవి సుబ్బారావు, పలువురు చేనేత పద్మశాలియ సంఘాల నాయ కులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు, నాగమల్లేశ్వరరావు మృతి పట్ల నివాళులర్పించారు. అదేవిధంగా. పలువురు పద్మ శాలి ప్రముఖులు ఆయన పార్థివ దేహం పై పుష్ప గుచ్చాలు, పూల మాలలు వేసి పోలిశెట్టికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య, ఉన్నారు.

## ఎరువులు వాడకం పై రైతులకు అవగాహన



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు. రేపల్లె రూరల్ మండలం పేటేరు 1.పేటేరు 2. గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అధికారి విజయ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు మానవ ఆరోగ్య విష యాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు సుష్మ, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్తు సమస్య లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో విద్యుత్తు సమస్య లేకుండా చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.బుధవారం కంభాలపాడు ఎస్సీ కాలనీలో నూతన విద్యుత్ లైన్ స్థంబాల ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల, పేద రైతుల కోసం ఆర్‌డిఎస్ఎస్ పనులు ప్రారంభించినట్లు, భవిష్యత్తులో నియోజక వర్గంలోని 4 మండలాల్లో వోల్టేజ్ లేకుండా త్రీ ఫేస్ కరెంట్ ఇస్తూ,కరెంటు సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. 40 సంవత్సరాల అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,మంత్రివర్యులు నారా లోకేష్‌ల నేతృత్వంలో అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాలగిరి శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి నాయకులు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష మీగడ ఓబుల్ రెడ్డి, స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు కల్లూరి రవికుమార్‌రెడ్డి, కంబాలపాడు గ్రామ కమిటీ అధ్యక్షులుఅవులూరి కోటప్ప నాయుడు, మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నరేష్ ముల్లా గౌస్ భాషా, మద్దుల శ్రీనివాసులు, కల్లూరి భాస్కర్‌రెడ్డి, జవ్వాజి శైలు,సలగల రామయ్య, నేలటూరి డిబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా బుచ్చిబాబు బుచ్చిబాబుజవ్వాజి వెంకటేశ్వర్లు,జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలపై పనిభారం తగ్గించాలి

### తెలుగునాడు అంగన్వాడీ సంఘం



అద్దంకి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలపై పెరిగిన పనిభారాన్ని తగ్గించాలంటూ తెలుగునాడు అంగన్వాడీ సంఘం నేతలు మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర సచివాలయం వద్ద మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రిని బుధవారం సాయంత్రం కలిసి వినతిపత్రం అందించారు. దీర్ఘకాలంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు కనీసవేతనం, కార్యకర్తలకు, ఆయాలకు ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయం కల్పించాలన్నారు.స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు సదుపాయం, విరమణ అనంతరం పింఛన్లు, మెడికల్ సెలవులు, ప్రీస్కూలు బలేపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా బిల్లుల రేటు పెంచాలని, ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని, నిర్వాహణకు అవసరమైన దస్త్రాలను ప్రభుత్వమే సమకూర్చాలన్నారు. అన్నిరకాల సంక్షేమ పథకాలు వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సమ్మెకాలంలో మృతిచెందిన అంగన్వాడీలకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గడ్డం అనంతలక్ష్మి, కొల్లి లక్ష్మీనరసమ్మ, కోశాధికారి కొడాలి హేమలత, ఉపాధ్యక్షురాలు రత్నశ్రీ, కాత్యాయని, సరిత, కోకిల, రాష్ట్ర మహిళా నాయకురాలు బొప్పల నీరజ తదితరులు ఉన్నారు.

## ఆటో ఢీ వ్యక్తి మృతి



బల్లికురవ మేజర్‌న్యూస్: ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన బల్లికురవ గ్రామానికి చెందిన పావులూరి హరిబాబు (60) సంవత్సరాలు పొలం పనులు నిమిత్తం రోడ్డు పక్కనె నడుచుకుంటూ పొలం వెళ్తున్నాడు.వినుకొండ నుంచి గొర్రెలను తీసుకువచ్చి బల్లికురవలో దించి తిరిగి వినుకొండ వెళ్తున్న ఏపీ39టిహెచ్ 1076 నెంబర్ గల నాలుగు చక్రాల ఆటో బల్లికురవ నుండి చెన్నుపల్లి వెళ్లే రహదారి మధ్యలో నడిచి వెళుతున్న హరిబాబును ఎనక నుండి బలంగా డి కొనడంతో హరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు.ఎస్ఐ జీవి చౌదరి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హరిబాబు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీజనల్‌వ్యాధుల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ జాగ్రత్తలు వహించాలి:సర్పంచ్

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్‌బాబు పంచాయతీ అధికారులను కోరారు. వెంటనే స్పందించిన పంచాయితీ సిబ్బంది బుధవారం యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ అరుణబాయి కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీదుల్లో బ్లీచింగ్,ఎబ్బెట్ స్ప్రే పిచికారి చేయించారు. పట్టణంలోని ప్రజలు కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ అరుణబాయి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డిప్రజలను కోరారు.

## ఈనెల 8 నుండి 14 వరకు జరిగే ప్రజాపోరులో పాల్గొనాలని సిపిఎం పిలుపు

కొండేపి మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ధరలభారాలు మహిళలు చిన్నారులపై పెరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా నవంబర్ 8నుండి 14 వరకు జరిగే ప్రజాపోరులో పాల్గొనాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం మండల ఏడవ మహాసభలు కొండేపిలో జరిగాయి ఈ సభలకు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య అంగలకుర్తి విశ్రాంతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన పూనాటి మాట్లాడుతూ ఎన్నికలకు ముందుగా 420 పార్లమెంటు స్థానాలు వస్తాయని దానితో రాజ్యాంగాన్ని మార్చేస్తామని దేశాన్ని వికసిత భారతదేశంగా మారుస్తామని బిజెపి ప్రగల్భాలు పలికిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ప్రజల మీద ధరల భారాలను కేంద్ర ప్రభుత్వం మోపిందని రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇప్పిస్తామనటం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టడం లాంటి చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గడ్డం పిచ్చయ్య ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి ముప్పరాజు లక్ష్మమ్మ పూలమాలవేసి అమరవీరులకు నివాళులర్పించారు.ఈసభలో సిపిఎం నాయకులు మల్లెల కొండయ్య అంగళకుర్తి చిన్న బ్రహ్మయ్య వి.రూబెన్ జి.వందనం యం.చిన్న పేతురు పుట్టా రామారావు యల్ పరిశుద్ధం సుకన్య సుధాకర్ శ్రీను ఏ.సూరిబాబు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ అనుమానాస్పద మృతి



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి చిన్న చెరువులో బాప్టిస్ట్ పాలేనికి చెందిన సుశీల అనే వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన జరిగింది.ఒక్కసారిగా చెరువులో కేకలతో మహిళ మునిగిపోతుండగా ఓ ఆటో డ్రైవర్ చూసి చెరువు దగ్గరకు వెళ్లేసరికి వివాహిత చిన్న చెరువు నీళ్లలో పూర్తిగా మునిగిపోయిన పరిస్థితి ఉన్నట్లు గమనించాడు.వెంటనే పోలీసులకు ఆటో డ్రైవర్ సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు. సహాయక చర్యల కోసం మృతురాలి బంధువులు మరియు గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. మృతురాలు స్థానిక బాప్టిస్ట్ పాలేనికి చెందిన సుశీలగా వివాహితగా గుర్తించారు. బుధవారం ఉదయం బయటికి వెళ్లిన వివాహిత సుశీల ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో బంధువులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం చిన్న చెరువులో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గ్రామంలో తెలియడంతో ఒక్కసారిగా సంఘటన స్థలానికి బంధువులు చేరుకున్నారు.ఇటీవల కాలంలో ఆరోగ్యం సరిగా లేక పోవడంతో కలత చెంది మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు, బంధువులు చెబుతున్నారు.

## టి టి డి పాలకమండలి సభ్యులు ఎం.ఎస్ రాజుకి అభినందనలు తెలిపిన టి ఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు బాధ్యతలు చేపట్టిన ఎం.ఎస్ రాజుకి రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి వెళున్న ఎం.ఎస్.రాజును కలుసుకొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు సాధించాలని ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు మీ ద్వారా అందాలని కోరుతూ ఆ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నానని అనిల్ కుమార్ ఆకాంక్షించారు.

## పెద్దబొమ్మలపురంలో సీజనల్ డిసీజెస్ అవగాహన



పెద్దదోర్నాల. మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని..పెద్ద బొమ్మలాపురం గ్రామంలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం ఈరోజు జరిగినది. ఈ కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ .రమేష్ బాబు. మరియు మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని మరియు ఇంటా బయటా నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని కూలర్లు, ఫ్రిజ్ లు, తొట్లు, టైర్లు కొబ్బరిబోండాల్లా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలి అని కూడా చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినారు. ధో మలు కుట్టకుండా జాగ్రత్త లు తీసుకోవాలని చెప్పినారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భాను, ఆశాలు, ఏ. డబ్ల్యూ డబ్ల్యూ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మండలం మండల సమైక్య భవనములో నేడు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి . ఎం. నాసర్ రెడ్డి. మాట్లాడుతూ ఉల్లాస్ శిక్షణ గురించి ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ప్రభుత్వ పథకాలు అందుకొని అందులో భాగంగా ప్రతి మహిళ నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత వైపు మరలాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వయోజన విద్య సూపర్వైజర్ మార్కాపూర్ కన్నెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక అక్షరాస్యతో పాటు సామాజిక అభివృద్ధి వైపు మరియు ఆర్థిక అక్షరాస్యత వైపు మరలి మహిళ అక్షరాస్యులు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏ పి ఎం దర్శనం పోలయ్య మరియు సీ.సీ.లు ఆశీర్వాదం, శ్రీను మరియు సంఘ సభ్యులు వాలంటీర్లు. పాల్గొన్నారు

## రీసర్వేతో భూసమస్యల పరిష్కారం



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: భూముల రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం రీసర్వేపై మండలంలోని చింతపూడు సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా చింతపూడు రెవెన్యూ పరిధిలో రీసర్వే వివరాలను తెలిపి అనంతరం రీసర్వే పత్రాలను రైతులకు అందజేశారు. ఈసందర్భంగా మండల సర్వేయర్ మాట్లాడుతూ గ్రామాలలో రీసర్వేతో రైతుల భూములను గుర్తించి హద్దులు ఏర్పరచి విస్తీర్ణం తేడాలేకుండా ఉంటున్నట్లు అదేవిధంగా రైతుల మధ్య విభేదాలు ఘర్షణలు లేకుండా సామరస్యంగా ఉండటానికి రీసర్వే ఉపయోగపడుతుందన్నారు. సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, మాజీసర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు, గ్రామరైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలకు మేజర్ పంచాయతీ సర్పంచ్ కంప్యూటర్స్ అందజేత




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మేజర్ పంచాయతీ కార్యాలయంలో 1.2.3.4. సచివాలయాలకు మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక. స్టేషనరీ. కంప్యూటర్స్ ఇతర సామాగ్రిలను అందజేశారు. సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు పనులుచేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. శివ కోటేశ్వరరావు. బ్రహ్మాచారి. కృపాచారి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## స్వయం సహాయక సంఘాలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లాస్థాయి వర్క్‌షాప్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా సాధికారతకు స్వయం సహాయక సంఘాలు ఇతోధికంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జరిగిన స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్ నిర్వహణపై నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు మహిళా సాధికారతకు కృషి చేయాలన్నారు. ప్రతి బాలిక కచ్చితంగా చదువుకునేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయడంతో పాటు సామాజిక మార్పునకు కృషి చేయాలన్నారు. జిల్లాలో బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు ముఖ్యంగా బాలికలపై దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నవని, బాల్య వివాహాలను అరికట్టుటకు క్యాంపెయిన్ చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి స్వయం సహాయక సంఘాలా సభ్యులు భాగస్వాములు కావాల్సిన అవసరం వుందన్నారు. ఈ యాప్ జనవరి మాసానికి అందుబాటులో రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రవి కుమార్, ఏ.ఓ వినీల్, టెక్నికల్ సిబ్బంది ఫణి కుమారి, సంతోష్ కుమార్, జయకుమార్, కల్పన, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ హరిహర క్షేత్రంలో

# నేటి నుంచి నిత్యాన్నదానం

## శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట, మహాపడి భజన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో గురువారం నుంచి సర్వ దీక్షా స్వాములకు ఏటా ఆనవాయితీగా జరుగు నిత్యాన్నదానం ప్రారంభిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతి నిధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా క్షేత్రంలో గురువారం ఉదయం మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు హరిహరసుత అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, పంచామృత, అభిషేకాలతో పాటు కలశ ప్రాణప్రతిష్ట మహెూత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో చేపట్టనున్న నిత్యాన్నదానంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ హరహర సుత శ్రీ అయ్యప్పస్వామి వారి మహా పడిపూజ జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట, అభిషేకం, మహా పడిపూజ, నిత్యాన్నదానంలో సర్వ దీక్షా స్వాములు పాల్గొని భిక్ష స్వీకరించి శ్రీ అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని దీక్షా స్వాములను కోరారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వొద్దు

## పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఈ రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై మార్కెటింగ్, పౌర సరఫరాలు, వ్యవసాయ, ట్రాన్స్‌పోర్టు, మార్కెటింగ్, కోపరేటివ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్‌లో వ్యవసాయ శాఖ వారి అంచనాల ప్రకారం 59,547 మెట్రిక్ టన్నుల ధాన్యం, 61, 583 మెట్రిక్ టన్నుల రెడ్ గ్రామ్ పంట ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రబీ సీజన్‌లో ఉత్పత్తి అయిన పంటను కొనుగోలు చేసేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్లు, వీఎవోలు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసుకొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రక్కా ప్రణాళికతో గన్నీ బ్యాగ్స్, హామాలీలు, ట్రాన్స్‌పోర్టు వాహనాలు, ముందుగానే సిద్ధం చేయాలన్నారు. గన్నీ బ్యాగ్స్ సమస్య తలెత్తకుండా ముందుగానే ఎన్ని అవసరమో నిర్ధారించి, సిద్దం చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి సేకరణ కమిటీల ఏర్పాటు తో పాటు సంబంధిత కమిటీల సమావేశాల షెడ్యూల్‌ను రూపొందించి ఈ నెలాఖరు నాటికి అన్నీ స్థాయిలో కమిటీల సమావేశాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, డి.ఎస్.ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, డిఎస్‌వో పద్మశ్రీ, డీటీసీ సుశీల, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ, సివిల్ సప్లయి, మార్కెటింగ్, ఎఫ్‌సీఐ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టెట్ ఫలితాల్లో శ్రీవికాస్

# కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్టోబర్ 2024లో జరిగిన టెట్ -1-ఏ ఫలితాల్లో నగరంలోని అంజయ్య రోడ్డులో ఉన్న శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.మోహన్‌రావు, డైరెక్టర్ పి. వీరయ్యలు అభినందించారు. ఒంగోలు చెందిన పి.చందనశ్రీ జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు 140.73/150, ఈ.మేరిరాణి 140/150, కె.అంజమ్మ 136.95/150, ఐ. మౌనిక 134.07/150, డి.ప్రభావతి 134/150 మార్కులు సాధించారు. 130కిపైగా మార్కులు సాధించిన 20 మంది, 125కిపైగా సాధించిన వారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కోచింగ్ కరస్పాండెంట్ కె. మోహన్‌రావు, డైరెక్టర్ పి. వీరయ్యలు అభినందించారు.

## నాడు పరుగులు.. నేడు నిర్లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** క్షేత్రస్థాయి పరిశీలనలో బహిర్గతమవుతుండటంతో అధికారులు ఇప్పటి ప్రభుత్వం చెప్పినట్లు పనిచేస్తే తమ బండారాలు బయట పడతాయని వణుకుతున్నారు. ఫలితంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న తీరు ప్రజాప్రతినిధుల వద్దకు ఫిర్యాదుల వెల్లువగా వెళుతున్నాయి. గత ప్రభుత్వంలో ప్రతి పనికి లెక్కకట్టి వసూలు చేసుకొన్న మరికొందరు అధికారులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పారదర్శకత విధానాలు మింగుడు పడటంలేదు. తమ సంపాదనకు గండి పడిందనే భావనలో ఉన్న కొందరు జిల్లా, మండల స్థాయి అధికారులు కూటమి పథకాలను, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు పరచడంలో అనాశక్తిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అధికారుల తీరు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇటీవల జరిగిన డిఆర్‌సిలో కూడా వీటిని బలోపేతం చేసేలా అధికారుల తీరు ఉండటం ప్రజాప్రతినిధులకు అసహనం కలిగిస్తుంది. జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా వ్యక్తమవుతుండటంతో సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులు పలుమార్లు తెలియజేసినా పరిస్థితిలో మార్పు కనిపించడంలేదు. దీంతో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం, నిర్లిప్తతతో ఉన్న అధికారులపై వేటు వేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే దామచర్ల ఆదేశం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల గుణతులను తత్వాన్ని పరిష్కరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్‌లో మండల రెవిన్యూ సమస్యల కోసం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశాని రెవిన్యూ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సు కు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఉద్యోగం రాలేదని ఆత్మహత్య




దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామంలో డిగ్రీ పూర్తి చేసుకుని నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ ఉద్యోగం రాలేదని వెల్లంపల్లి సురేష్ అనే నిరుద్యోగి ఇంట్లో ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేదరికంలో ఉన్న సురేష్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డీ.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు పిచ్చయ్య కోరారు.రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగిపోతా ఉన్నారని ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు ఈ సందర్భంగా బుధవారం మారేళ్ల గ్రామంలో వారి కుటుంబాన్ని డివైఎఫ్ఐ నాయకులు పరామర్శించడం పరామర్శించా రు.

## అమ్మ ఆశ్రమ వృద్ధులకు ప్లేట్లు, గ్లాసులు, పండ్లు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: హైదరాబాద్ వాస్తవ్యులు కీ.శే మన్నె సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోడలు మన్నే శ్రీనివాస్ వాణి స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు ప్లేట్లు, గ్లాసులు, స్వీట్స్, పండ్లు వారి స్నేహితుడు రావి యల్లమందయ్యచే పంపించారు. కోలలపూడి గ్రామానికి చెందిన గోరంట్ల చంద్రహాస్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు గోరంట్ల అనిల్ బాబు రజిని వృద్ధులకు అన్నదానం జరిపించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియ జేశారు.

## ఉల్లాస్‌తో అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి



కొమరోలు, మేజర్‌న్యూస్: నిరక్షరాస్యులైన వయోజనులకు అక్షరాస్యులుగా చేయటానికి గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా శిక్షణ పొంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో మస్తాన్‌వలి బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక వెలుగు ఇన్చార్జి ఎపిఎం రంగనాయకులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ వెలుగు పొదుపు సంఘాల ద్వారా ఆయా గ్రూపుల్లోని చదువుకున్న మహిళలను వాలంటీర్లుగా ఎన్నుకొని, ఆ మహిళలకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా ఒక్కొక్క వాలంటీరు పదిమందికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి కార్యక్రమం రూపుదిద్దుతున్నామని, అందులో భాగంగానే నేడు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. 15 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల లోపు వయోజనులను అక్షర జ్ఞానం నేర్పించి తద్వారా వారికి కనీసం పొదుపు గ్రూపులో తీర్మానాలు, పొదుపు సంఘాల లావాదేవీలు అలాగే డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కల్పించడం ఇవన్నీ కూడా చేయడం జరుగుతుందని, దీనిని నిరక్షరాశులయినా వయోజనులు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మండలంలో ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బ్రాహ్మణపల్లి, అల్లినగరం గ్రామపంచాయతీలను ఎన్నుకొని సుమారు 460 మంది వయోజనులను ఎంచుకొని మార్చి 2025 లోపు అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ చౌవిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, వెలుగు సీసీలు స్వప్న, మోజెస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య దర్శి నియోజకవర్గ 16వ మహాసభలను పొట్టి శ్రీరాములు కాలేజీలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రామాంజి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ హాజరై మాట్లాడుతూ విద్యా రంగా సమస్యలు పరిష్కారం విద్యార్థుల పోరాటం వల్లే జరుగుతుందని. దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఎ.ఐ.ఎస్.ఎఫ్ అని 89 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్య విధానం వలన అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాల విద్యకు దూర మవుతున్నారని ఈ విధానానికి వ్యతిరేకంగా దర్శి నియోజకవర్గంలో పోరాటాలు నిర్వహించాలని అన్నా రు. రాష్ట్రం లో సుమారుగా 70 వేల మంది వైసీపీ ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారని. గతంలో యువగళం పాద యాత్రలో నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం.77 ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. మరో అతిధి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక విద్యా ర్థులు ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయిలో మౌలిక సదుపా యాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మ టిక్ చార్జీలను విడుదల చేయాలని అన్నారు. మహాసభలలో ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు, కే.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, కే.బాలయ్య పాల్గొని ప్రసం గించారు. ముందుగా పట్టణంలో విద్యార్థుల తో ర్యాలీ నిర్వ హించారు. మహాసభ ప్రారంభం సందర్భం గా పెద్దిరాజు జం డా ఆవి ష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గొం గటి స్టాలిన్, సురేం ద్ర, కొరివి అనిల్, జోయల్, ఆర్.చందు, శిరీష, అపర్ణ, సుధా రాణి, సావిత్రి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలి: జెల్ది బాగ్య శ్రీధర్




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన పేదల కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) జిల్లా కార్యదర్శి జెల్దీ భాగ్య శ్రీధర్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమావేశం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ పేదలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న కాలనీలకు మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని త్రాగు నీటి కుళాయిలు,సీసీ రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మురుగు కాలవలు, అంగన్వాడీ కేంద్రాలు, పార్కులు, వీధి దీపాలు వంటి వసతులను సమకూర్చాలని కోరారు. సిపిఐ పార్టీ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బాపట్ల పట్టణ పరిధిలోని ప్యాడిసన్ పేట ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్, మూలపాలెం ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్, బేతనీ కాలనీ ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్. మార్కెట్ యార్డ్ ఎదురు ప్రభుత్వ ప్రైవేటు భూములలో నివసిస్తున్న వారికి, వైయస్సార్ నగర్, డ్రైవర్స్ కాలనీలో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు అన్ని సదుపా యాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలకు వందరోజుల పని కల్పించినట్లు పట్టణ ప్రాంత వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మామిడి బత్తుల అశోక్, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు నీరు ప్రకటనలకే పరిమితం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రం బాపట్ల నియోజకవర్గంలో మంత్రులు పర్యటించిన సందర్భాల్లో కూటమి ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తుందని హామీలు ఇస్తున్నారు. ఆ హామీ ప్రకటనలకే పరిమితం అయిందని అన్నారు బాపట్ల రైతు లేళ్ల అప్పయ్య నాయుడు. బాపట్ల నియోజకవర్గంలో రైతులు నీళ్లు లేక పొలాలు ఎండిపోతూ ఆత్మహత్యలే శరణ్యం అంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల మండల పరిధిలో న్యూ ముత్తాయి పాలెం ఛానల్లో గత జూన్ నుండి కూడా పై పక్కకు నీరు వస్తుందే కానీ క్రింద పక్కకు నీరు పారట్లేదని దీనిపై అధికారులకు రైతులు అనేకమార్లు విన్నవించుకున్న ఏమి ప్రయోజనం కలుగుటలేదని ఇప్పుడు పంట చిరు పొట్టల మీద ఉన్నాయి పొలానికి ఈ నాట్లు కూడా మొన్న కురిసిన అధిక వర్షాలకు నాటిన నాట్లని రైతు ఆవే దన వ్యక్తపరుస్తున్నారు. కలెక్టర్ కు మెమొరాండం ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఇచ్చిన సమయంలో బాగు చేస్తాము అని హామీలు ఇస్తున్నారు కానీ చేయట్లేదని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకు వెళితే చేశాము నీళ్లు వస్తాయి అంటున్నారే కానీ అరికాళ్ళకు కూడా అంటని నీరు పారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ ప్రాం త రైతు లు. గత 20 సంవత్సరాల నుండి ఎన్నడూ లేని విధంగా ఈ సంవ త్సరం నీరు లేక పంటలు ఎండుతున్న దుస్థితి ఏర్ప డిందని తెలియజేశారు రైతు లేళ్ల అప్పయ్య నాయుడు.

# జనసేన పార్టీ మండల కార్యదర్శులుగా పద్యాల, వడ్రాణం



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మోదుకూరు గ్రామానికి చెందిన జనసైనికులు పద్యాల కేశవ, కార్యదర్శిగా వడ్రాణం బాలకృష్ణను నియమించినట్లు జనసేన పార్టీ జిల్లా నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో చుండూరు మండల పార్టీ అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్య దర్శి, కార్యదర్శి నియామకం జరిగిందన్నారు.ఎంపిక చేసిన ఇరువురికి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు చేతుల మీదగా నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్యాల కేశవ, వడ్రాణం బాలకృష్ణ లు నిబద్ధత కలిగిన కార్యకర్తలని వారు పార్టీకి చేసిన కృషికి తగిన పదవులు లభించాయని అమ్మిశెట్టి శ్రీరామ్ మూర్తి సారథ్యంలో చుండూరు మండలంలో జనసేన పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని రాబోవు రోజుల్లో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయాలంటే అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటే మనందరం బాగుంటామని అందరూ జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పదవులు వరిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో శీను,మోదుకూరు జన సైనికులు పాల్గొన్నారు.

## పెద్దపట్టపుపాలెంలో రెవెన్యూ గ్రామ సభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపుపాలెంలో బుధవారం రెవెన్యూ గ్రామసభ జరిగింది. భూముల రీసర్వేలో జరిగిన అవకతవకలపై రైతుల నుంచి 18 ఫిర్యాదులు అందాయని మండల తహశీల్దార్ వి.లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరి స్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవల జయరామ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలతో హనుమంతపాడు ఎంపిడిఓ యం.రంగసుబ్బరాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం పలువురు మండల పరిషత్ అధికారులు నూతన ఇంచార్జి ఎంపిడిఓను కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు, సూపరెండెంట్ షేక్ ఖాదర బీ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కారానికే గ్రామ సభలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కారానికే ప్రభుత్వం గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో బుధవారం రీ సర్వేలో గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ అద్దంకి స్రవంతి మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి తప్పులను సరి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నెల రోజులు లోపు సరి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల టిడిపి నాయకులు మందలపు తిరుపతి రావు, మండల సర్వేయర్ కాటం రాజు, విఆర్ఓ సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా అన్నారు. కర్లపాలెం ఏఐటీయూసీ మండల కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ సమస్యలపై కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ ఇసుక త్రవ్వకం ప్రవేటు ఏజెన్సీలకు ఇవ్వకుండా ,ఇసుక ర్యాంపులను ప్రభుత్వమేనిర్వహించాలన్నారు.సమస్యల పరిష్కారంకు ఈ నెల 11 తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఉంటుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పఠాన్ జలీల్ ఖాన్, శవనం కోటిరెడ్డి, ఎస్ సమ్మద్ ,షేక్ ఖాసీం పాల్గొన్నారు.

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి, పెద గొల్లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి కె.వి.రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొగాకు పంట వలన ఆర్థిక మరియు ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన మినుము, అలసంద సాగు చేసుకున్నందువల్ల సాగుబడి ఖర్చు, కూలీల ఖర్చు తగ్గించుకొని రైతులు లాభపడవచ్చని తెలిపారు. ఎరువులు పురుగుమందులు తగ్గించుకొని నేల, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సోలార్ వాడకంతో విద్యుత్ పొదుపు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులు ప్రతిఒక్కరు తమఇంటికి సోలార్ పెట్టుకోవడం వలన విద్యుత్ పొదుపు చేయడమే కాకుండా ప్రజలకు ఆర్థికభారం తగ్గుతుందని కనిగిరి విద్యుత్ ఇఇ ఆపరేషన్స్ ఏ.వీరయ్య, పామూరు డిఇ, ఏడిఇ డి.వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పియం సూర్యఘర్ సోలార్‌పై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 3కిలోవాట్ల సోలార్ కు ప్రభుత్వం 78వేల రూపాయలు సబ్సిడీ ఒకకిలో వాట్‌కు 30వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నట్లు బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## బాల్యం నుండే సేవా దృక్పథం అలవర్చుకోవాలి: రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని సీతారావమ్మ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ మహిళ కార్యదర్శి బండ్రెడ్డి రజని పిల్లలకు ప్రోత్సహక బహుమతులుగా ఎగ్జామ్స్ పాడ్ లు అందచేసి సేవాదృక్పథం అలవారుచుకోవాలి అని తెలియజేశారు.

# పరిశుభ్రతలో పంచాయతీలు బేస్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అధికారులకు 'ప్రత్యేక' కష్టాలు తొలగేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్రింది స్థాయి వారు పనిచేస్తే గ్రామాలను అధికారులు అభివృద్ధి వైపుకు తీసుకుపోతారు.పంచాయతీల్లో అభివృద్ధి పరుగులు తీసేలా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అదే విధానంలో గ్రామ స్థాయి ఉద్యోగులు, కార్మికులు పారిశుధ్యంలో పంచాయితీ లపై ప్రత్యేక దృష్టి పెట్టారు.రాష్ట్రంలో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులల్లోనే పుల్లలచెరువు మండలానికి నూతనంగా వచ్చిన మండల పరిషత్ అధికారి వసంతరావు నాయక్, పుల్లలచెరువు పంచాయితీ కార్యదర్శి మరియు ఈఓపిఆర్డి శ్రీనివాసులు గ్రామంలోని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే గ్రామంలోని చెత్త,మురుగునీరు కాలువలు తీపించడము,బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం వంటి పనులు చేపిస్తు పంచాయతీని ఒక మంచి గ్రామంగా,మండలంగా తీర్చడానికి కంకణం కట్టుకొని దగ్గరుండి పారిశుధ్య కార్మికులు చేత పని చేస్తున్నారు.గత ప్రభుత్వంలో చేయలేని పని కూటమి ప్రభుత్వంలో అధికారులు సాధ్యము చేసి చూపెడుతున్నారు.

**పంచాయితీ పరిశుభ్రతే లక్ష్యంగా అధికారులు**

పల్లెలను పచ్చదనం, పరిశుభ్రంతో తీర్చిదిద్దేందుకు మండలంలో భాధ్యతలు చేపట్టిన నుంచి కార్యాచరణ ప్రణాళిక తయారీ చేసుకుని ఎలా పని చేస్తే పల్లె పరిశుభ్రంగా మారుతాయని ఒక మంచి ఉద్దేశంతో పల్లెలను బాగుచేస్తున్నారు ఎంపీడీవో వసంతరావు నాయక్ ,ఈఓపిఆర్డి శ్రీనివాసులు. ఇప్పటి నుంచి అయిన పరిశుభ్రత, పచ్చదనం వైపు పల్లెలు అడుగులు వేయడానికి సమయం ఆసన్నం కావడంతో కార్యాచరణ రూపకల్పనలో మండలంలోని పారిశుధ్య కార్మి కుల తోపాటుకూడా అధికారులు తలమునకలు అవుతున్నా రు.

**ఎన్నడులేని విధముగా గ్రామాలు పరిశుభ్రం.**

అధికారులు తలుచుకుంటే ఏదైనా చేయగలరని నిరూపిస్తున్నారు. ఎంపీడీవో వసంతరావు నాయక్ ,ఈఓపిఆర్డి శ్రీనివాసులు చెత్తతో,మురుగునీరుతో పల్లెలు అపరిశుభ్రంతో ఉంటే ప్రజలు రోగాలన బారిన పడి అనారోగ్యం పాలు అవుతారని తలంచి పచ్చదనం పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త ప్రతి రోజు పారిశుధ్య కార్మికులు వచ్చేలోగా తడి పొడి చెత్త బుట్టలో వేయాలని దాని పారిశుధ్య కార్మికులు తీసుకొని వెళ్తారని చెప్పు శుభ్రం చెపిస్తున్నారు. ఇల మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం వైపు అడుగులు ముందుకు వేస్తే మండలం జిల్లాలోనే మొదటి స్థానం సాదిస్తుందని అన్నారు. పారిశుధ్య కార్మికులు శ్రమించి పనిచేయాలని వారికి సూచించారు.

## కౌశల్-2024 పోస్టర్ ఆవిష్కరణ



చీరాల, మేజర్‌న్యూస్: భారతీయ విజ్ఞాన మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న కౌశల్ 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల పోస్టర్‌ను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం బుధ వారం చీరాలలోని విఆర్ఎస్ వైఆర్ఎన్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో చదివే 8,9,10 విద్యార్థులకు క్విజ్, పోస్టర్, రీల్స్ విభాగాల్లో పాఠశాల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లలలో పోటీ తత్వం పెంపొందించేందుకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని డీఈవో ఎస్.పురు షోత్తం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీ య స్థానాలు పొందిన వారికి నగదు బహుమతులు అంద జేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎంఈవో పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఎంవో మోజెస్, జిల్లా కౌశల్ కో ఆర్డినేటర్ పి.పూర్ణ చంద్ర రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, సైన్స్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, సంజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా అభివృద్ధికి కృషి చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గానికి నిధులు కేటాయించి క్రీడా అభివృద్ధికి కృషి చెయలని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ అనిమిని రవి నాయుడుని టిడిపి నాయకులు, రెండో వార్డు కౌన్సిలర్ వి.సి.రెడ్డి కోరారు. తిరుపతిలోని రవి నాయుడు కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో దర్శికి ఇండోర్ స్టేడియం మంజూరు చేసి నిధులు కేటాయించిం దని, నిర్మాణంలో ఉండగా అనంతరం అధికారం లోకి వచ్చిన వైసిపి పనులు నిలిపి వేసిందని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎంపి మాగుంట శ్రీనివాస రెడ్డితో మాట్లాడి నిధులు కేటాయించి ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. గొట్టిపాటి లక్ష్మితో మాట్లాడి దర్శి నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తానని అన్నారు. అదే విధంగా గ్రామీణ క్రీడలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తానని అన్నారని తెలిపారు. నియోజకవర్గం ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మితో చర్చించి ఆమెతో పాటు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు అన్నారు. రవి నాయుడును కౌన్సిలర్ వి.సి.రెడ్డి, నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాల కృష్ణ, యువగళం వాలంటీర్ బ్రహ్మం చౌదరి ఘనంగా సన్మానించారు.

## పంటలు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బాలుపల్లి, ముండ్లపాడు గ్రామాలలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సంపత్ కుమార్, సిబ్బంది ఆయా గ్రామాలలో వరి, కంది, ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించి రైతుల ఆర్థిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు అదేవిధంగా రైతులకు అవసరమైన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, విత్తనాలు, సబ్సిడీపై ఎరువులు అందిస్తున్నట్లు రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈసందర్భంగా ప్రతిరైతు వేసిన పంటకు ఈపంట నమోదు చేయించుకోవాలని పంటలలో తెగుళ్ల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది రామశారద, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన ఈదర చెరువు వేలం పాట

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర పంచాయతీలోని ఈదర చెరువుకు వేలం పాట నిర్వహించగా ఎవరు డిపాజిట్ చెల్లించకపోవడంతో ఆ చెరువు పాట నిలిచిపోయింది. మరొక మూడు రోజుల్లో ఈదర చెరువుకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఆర్ జనార్దన్ తెలిపారు. చేపల చెరువు వేలంపాటకు గ్రామ సర్పంచ్ వంగల పద్మావతి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ ద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ ముఖ ద్వారా నిర్మాణ శంఖుస్థాపన పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుంచాల వెంకట శివ నాగి రెడ్డి,పులి చర్ల నరేందర రెడ్డి,రావి గోవింద రెడ్డి, రావి శ్రీనివాసరెడ్డి పగడం చంద్ర బాబు రెడ్డి,రావి నర్స రెడ్డి,కావూరి శ్రీ ని వాస రెడ్డి ,కావూరి మురళి రెడ్డి,తంత్రి సుధాకు మార్,కుంచాల నాగి రెడ్డి,రావి బావ న్నారాయణ రెడ్డి ,పోతురాజు కోటేశ్వ రరావు,అట్ల అంజి రెడ్డి,అక్కల రమణ రెడ్డి,చీరాల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## నిరక్ష్యరాసులను అక్షరాస్యులుగా చేయడమే ఉల్లాస్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు మహిళా ఎడ్యుకేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బి రవీంద్ర మాట్లా డుతూ డిజిటల్, ఫైనాన్సిల్ ,లీగల్ ఎడ్యుకేషన్ పట్ల డ్వాక్రా సంఘ మహి ళలు అవగాహన కలిగి ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుందరమ్మ, జడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## 300 లీటర్ల బెల్లం ఊట భూమిలో కలిపారు



బాపట్ల మేజర్ న్యూస్: అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్ %&% ఎక్సైజ్ (బాపట్ల %&% ప్రకాశం) కె.విజయ ఆదేశాల మేర కు బాపట్ల, ప్రొహిబిషన్ %&% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక ఆధ్వర్యంలో బాపట్ల సబ్ ఇన్స్పెక్టర్ డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక, ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పి.రాజేంద్రప్రసాద్ వారి వారి సిబ్బందితో కలిసి బాపట్ల మండలం, స్టువర్టుపురం గ్రామంలో నాటుసారాయి కొరకు దాడు లు నిర్వహించగా, నాటు సారాయిత యారీకి ఉపయోగించు 300 లీటర్ల బెల్లపు ఊటను కనుగొని, ధ్వంసం చేశారు.

# చింతల శీను కుటుంబ సభ్యుల్ని హోం మంత్రి అనిత పరామర్శించాలి

## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ అగ్రకుల నేతల వేధింపులు, పోలీసుల బెదిరింపులు వల్ల ఆత్మహత్య చేసుకున్న మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యులను హెూంమంత్రి అనిత పరామర్శించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ బాధితుల్ని పరామర్శించటం, ఆర్థిక సాయం ప్రకటించడంలో పార్టీ ఫీలింగ్ చూపించడం తెలుగుదేశం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి చెందిన మాదిగ రైతు చింతల శీను 4 ఎకరాల భూమిని ఆక్రమించుకున్న టిడిపి నాయకులు మన్నెపల్లి వెంకటేశ్వర్లు ముఠా ప్రభుత్వం మారాక, భూమిని తమ పేర్ల మీద ఆన్లైన్ చేయించుకుందన్నారు. మాదిగ రైతు అగ్రకులాల వేధింపులకు పోలీసులు బెదిరింపులకు గురై బలవన్మరణానికి పాల్పడితే హెూం మంత్రి పరామర్శించలేదన్నారు. పది రోజులైనా ఎక్స్‌ప్రేషియా కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా హెూం మంత్రి అనిత బలవన్మరణానికి పాల్పడ్డ మాదిగ రైతు చింతల శీను కుటుంబ సభ్యులను పరామర్శించి, 10 లక్షల రూపాయల ప్రభుత్వ సాయం అందజేయాలని, చింతల శ్రీనును బెదిరించిన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

## సాలిపేట బీసీ కాలనీ నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: రామాయపట్నం పోర్టు పరిధిలోని సాలిపేట బీసీ కాలనీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, పోర్టు ప్రారంభంలో మా గ్రామాన్ని సర్వే చేసి ఇంటి నెంబర్లు ఇచ్చారు. తమ పంచాయతీలోని కర్లపాలెం, సాలిపేట ఎస్టి ప్రజలకు ప్యాకేజీ అందజేశారు. తమకు మాత్రం ప్యాకేజీ ఇవ్వలేదు. పరిశ్రమల కోసం మా భూములు తీసుకున్నారు. రైల్వేట్రాక్ కోసం మా భూములు తీసుకున్నారు. ట్రాక్ వలన 60 ఎకరాలు మా పంట భూములు పాడైపోయాయని తెలిపారు. భూములు తీసుకొని తమ గ్రామం అక్కడే ఉంటే, మేము జీవనాధారం కోల్పోతాం. కావున మా భూములతో పాటు మా ఇండ్లకు కూడ నష్టపరిహారం అందజేసి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జి వి కుమారు, సాలిపేట గ్రామస్తులు, అట్లా కోటయ్య, శ్రీరామ్‌మూర్తి, కే వాసుదేవరావు, ఎస్ కృష్ణ, చల్లా వేముల స్వామి, బండారు రామారావు, నరేంద్ర, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ గారు స్పందిస్తూ, వెంటనే మీ గ్రామ సందర్శించి, పరిశీలన చేసి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఎంపిడిఓ చొరవతో క్షతగాత్రుడిని వైద్యం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ చొరవతో క్షతగాత్రునికి వైద్యసేవలు అందాయి. త్రిపురాంతకం ఎంపిడిఓ రాజ్‌కుమార్ విధి నిర్వహణలో భాగంగా కుంటవైపు నుండి త్రిపురాంతకం కార్యాలయానికి బయల్దేరాడు. అదే క్రమంలో గుంటూరు నుండి అనంతపురం వెళ్తున్న శ్రీనివాస రెడ్డి దూపాడు వద్ద అదుపుతప్పి బైకుపై నుండి జారిపడి తీవ్రగాయాలు అయ్యాయి. అయితే అది గమనించిన ఎంపిడిఓ రాజ్ కుమార్ క్షత గాత్రుని పైకి లేపి కూర్చోబెట్టాడు. అనంతరం దూపాడు వైద్యశాల సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న దూపాడు వైద్య శాల డాక్టర్ బ్రహ్మ తేజా తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీనివాసరెడ్డిని హైవే అంబులెన్స్ సహాయంతో వినుకొండ తరలించారు. ఘటనా స్థలానికి దూపాడు సర్పంచ్ అనుష రమేష్ క్షత గాత్రుడిని పరామర్శించారు.



## ప్రజల మనిషి మిడసల వెంకటసుబ్బయ్యకు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: సుదీర్ఘకాలం పాటు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన పేద ప్రజల పక్షపాతి కమ్యూనిస్టు పార్టీ యోధుడు మిడసల వెంకటసుబ్బయ్య 22వ వర్ధంతి సందర్భంగా నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సంస్మరణ సభ స్థానిక సీవియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో జరిగింది. తొలుత వివిధ రంగస్థల, సాహిత్య సంస్థల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు మాట్లాడుతూ రైతు ఉద్యమాలు కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు మిడసల వెంకటసుబ్బయ్య అని అన్నారు.

కళామిత్ర మండలి (తెలుగు లోగిలి)అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, కార్మిక నేత కరవది సుబ్బారావు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, అల్లూరు యం.పి.టి.సి మిట్నసల శాంతారావు, విశ్రాంత అధికారులు మెడ బలిమి సాంబశివరావు, తహశీల్దారు పేరయ్య, అంగలకుర్తి ప్రసాద్, కొప్పోలు వెంకటేశ్వర్లు, అయినంపూడి నరసింహం పాల్గొన్నారు.

## అన్నాక్యాంటిన్‌కు విరాళం అందజేత

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్‌కు గత రెండు నెలల నుంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విరాళాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అనూష కు మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి మందిరం ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ ధర్మపత్ని జయలక్ష్మి గార్లు10,000 రూపాయలు అందజేయడం జరిగింది. వీరు గత నెలలో 25వ తేదీ అన్న వితరణకు అన్నా క్యాంటీన్ కు 7వేల రూపాయలు అందజేశారు



## పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చీరాల మండలం ఇపురుపాలెం కాల్వకట్ట మరియు స్వర్ణ రోడ్డు కాల్వకట్టపై నివసించే యానాదులకు 15రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా స్వర్ణ రోడ్డు కాలువ కట్టపై చీరాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొణిదెల నాగకుమార్, ఈపురుపాలెం కల్వకట్టపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ డిబిఆర్సి సేవలను అభినందించారు. ప్రభుత్వ ఫలాలను అందుకోవాలని సూచిం చారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆధార్ రేషన్ కార్డులు పొంది ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం కావాలని బిడ్డలను విధిగా చదివించాలని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడాలని సూచించారు. డిబిఆర్సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలకు నష్టపోయిన వారికి విజయవాడతోపాటు బాపట్ల జిల్లా లంక గ్రామాలలో విస్తృత సేవలు అందించినట్లు తెలిపారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న యానాదులను గుర్తించి వారికి ఈరోజు 15 రకాల నిత్యవసర వస్తువుల అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వీఆర్వో వీరబాబు, ఈపురుపాలెం పంచాయతీ సిబ్బంది జి.సంజీవ్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, జి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాడేలేని పంచాయతీరాజ్ అధికారి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. కానీ ఈ మండలంలో గతంలో పంచాయతీరాజ్ అధికారి ఈ మండలంలో అందుబాటులో ఉంటూ 15 సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఉండేది. అయితే ఇటీవల ఈ మండలంలో పంచాయతీరాజ్ అధికారి బదిలీ కావడంతో ఇక్కడ ఒంగోలు నుంచి అధికారి ఇక్కడికి రావడం జరిగింది. అయితే ఇతను ఎప్పుడు వస్తున్నాడు ఎప్పుడు పోతున్నారు తెలియదు. ఈ మండలంలో 20 పంచాయతీలు, 24 గ్రామాలు ఉన్నాయి కానీ ఎప్పుడు వచ్చినా పంచాయతీరాజ్ కార్యాలయం మూతపడి ఉంటుంది ఇక్కడ పని చేస్తున్న అధికారి జాడ ఎక్కడ అని మండలంలో ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీవోలను వివరణ కోరగా నేను కొత్తగా వచ్చాను నాకు తెలియదు అని సమాధానం ఇస్తున్నారని ఆయన చెప్పారు.

## 'పొలం పిలుస్తుంది'తో రైతులకు సమస్యలు పరిష్కారం



కొమరోలు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతివారం మంగళ, బుధవారాలలో నిర్వహించడం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని వ్యవసాయ అధికారి రాజశ్రీ బుధవారం అల్లినగరం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజుకు రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలంబాట పంటల సాగుపై చర్చలు నిర్వహించడం, రైతులకు ఆధునిక వ్యవసాయక సాంకేతిక సమాచార పరిజ్ఞానం చేరవేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కార మార్గం సూచించడం కూడా జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి శిరీష, స్థానిక వ్యవసాయ సహాయకులు రమణమ్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.